శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## దివ్యాంగుల అభ్యున్నతికి జగనన్న ప్రభుత్వం పెద్దపీట




**కావలి, మే 17 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దివ్యాంగుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు తెలిపారు. కావలి పట్టణ ఎంపిడివో కార్యాలయంలో బుధవారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అలెంకో సంస్థ సహకారంతో దివ్యాంగుల ఉపకరణాల పంపిణీకి అర్హులను గుర్తించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీద మస్తాన్‌రావు మాట్లాడారు. దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి వుందన్నారు. సంబంధిత కేంద్ర మంత్రులతో చర్చించి జిల్లాలో క్యాంప్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దివ్యాంగుల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టలో పెట్టుకొని బీద మస్తాన్‌రావు అన్నతో మాట్లాడి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దివ్యాంగుల అర్హతలను బట్టి ఈ కార్యక్రమంలోనే ఎంప్లాయిమెంట్ చేయడం జరిగిందన్నారు. తద్వారా ఉద్యోగవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దివ్యాంగులు ఏ రకమైన ఉపకరణాలు కావాల్సి వస్తుందో వాటిని పంపిణీ చేసేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సంస్థ ఎడి అక్బర్ ఆలి, కావలి డివిజన్ అభివృద్ధి అధికారిణి కనకదుర్గాభవాని, ఎంపిడివో సుబ్బారావు, దివ్యాంగుల సంస్థ అధ్యక్షులు పోసిన వెంకట్రావు గౌడ్, టి.సి.మాల్యాద్రి, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ఉద్యోగులు,కార్మికుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ




**ముత్తుకూరు, మే17, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఈ హెచ్ఎస్ ఏజిఎమ్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు బుధవారం ఉదయం అడ్మిన్ బిల్డింగ్ లో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. మెడికోవర్ హాస్పిటల్‌కి చెందిన వైద్యులు బృందంచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ప్రపంచ హైపర్ టెన్షన్‌డే సందర్భంగా ఆదాని కృష్ణపట్నం పోర్టులో వైద్యశిబిరం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. హెల్త్ చెకప్‌లో భాగంగా బీపీ, షుగర్, ఇతర జనరల్ విభాగంకు సంబంధించి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 200మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసు, డాక్టర్ వైష్ణవ్, సిఓఓ సంజయ్‌కొత్త, అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, మనీష్ దావే, రామకృష్ణ, సిహెచ్ శ్రీనివాస్, ఏపూరి సురేంద్ర, రాంబాబు, మధుసూధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలతో కలెక్టర్ మాటామంతి



**కలిగిరి, మే17, ప్రభాతవార్త;** కలెక్టర్ హరినారాయణ బుధవారం కలిగిరి మండలంలో పర్యటించారు. కలెక్టర్ లింగసముద్రంమండలం వెళ్లా మార్గమధ్యంలోని కలిగిరిలో పర్యటించారు. ఈసందర్భంగా కలిగిరిలో జరుగుతున్న ఉపాది హామీ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఉపాదికూలీలతో మాట్లాడిన కలెక్టర్ పనులసమయంలో కూలీలకు అందవలసిన సదుపాయాలు అందుతున్నాయా!లేదా అంటూ అధికారులను అడిగితెలుసుకున్నారు. ఎండలు అధికముగా ఉన్నందున కూలీపనులు వీలైనంత తొందరగా ముగించుకోవాలని కూలీలు ఎండదెబ్బతగలకుండా చూడాలన్నారు. ప్రజలుకూడా ఎండల్లో అధికంగా తిరగవద్దని సలహాఇచ్చారు. ఈసందర్భంగా కలిగిరికి వచ్చిన కలెక్టర్ని కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి కలసి మండలంలోని సమస్యలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మండలకేంద్రమైన కలిగిరి చెరువుకు ఉత్తరకాల్వనుండి లిఫ్ట్ఇరిగేషన్ పనులు పూర్తిచేయించాలని కోరారు. అదేవిధంగాప్రతినిత్యం నెల్లూరువెళ్లే ప్రయాణీకులు రోడ్డుసరిగాలేనందున నరక యాతన పడుతున్నారని అసనాపురంనుండి పాతనాపురంవరకు రోడ్డు బాగా దెబ్బనినందున ఈసమస్యనుకూడా సానుకూలంగా స్పందించాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ వెంట జిల్లాడ్వామా పిడివెంకట్రావు, కలిగిరి మండల తాసిల్దారు రామక్రిష్ణ, యంపిడిఓకళాదర రావు, ఎపిఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే కఠిన చర్యలు



**నెల్లూరు కార్పొరేషన్, మే17, ప్రభాతవార్త** క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యచరణలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ప్రణాళికబద్ధంగా నిర్వహిస్తున్న డోర్‌టుడోర్ చెత్త సేకరణకు ప్రజలంతా సహకరించాలని, హోటళ్లు, వ్యాపార, వాణిజ్య కార్యాలయాల నిర్వహకులు బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వికాస్‌మర్మత్ హెచ్చరించారు. స్థానిక 37వ డివిజన్ క్రాంతినగర్, మాగుంట లేఅవుట్ దక్షిణం, మిలటరీ కాలనీ, కొండయపాలెం ప్రాంతాల్లోని శానిటేషన్ మస్టర్ పాయింట్‌ను కమిషనర్ బుధవారం ఉదయం 6:30 గంటలకు పరిశీలించారు. డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బంది హాజరును కమిషనర్ పరిశీలించారు. ముందస్తు అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరు అయిన సిబ్బందికి నోటీసులు జారీ చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రైన్ సినియా హాల్ ఎదుట వీదిలో హోటళ్లు, షాపుల నిర్వహకులు పరిసరాల పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాంటి వారిని గుర్తించి నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీపంలోని ఒక హోటల్లో భోజనం చేసిన అరటి ఆకులు, ఇతర వ్యర్థాలు వీధుల్లో వేయడాన్ని గుర్తించిన వారిని పద్ధతి మార్చుకో కపోతే వ్యర్థాలను తిరిగి హోటల్లో వేయిస్తామని, లై సెన్స్ రద్దు చేస్తామని కమిషనర్ హెచ్చరించారు. అనంతరం స్థానికంగా ఇంటింటికి తిరుగుతూ మినరల్ వాటర్ సరఫరా చేస్తున్న మంచినీటి విహనం నిర్వహకునితో మాట్లాడారు. మంచినీటి కేంద్రం వివరాలు ,నాణ్యతా ప్రమాణాలు, ధర తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. నగరవ్యాప్తంగా అన్ని డివిజన్లో పారిశుధ్య నిర్వహణ పనులను ఆకస్మిక తనిఖీలు చేస్తానని విధినిర్వహణలో ప్రతిఒక్కరూ బాధ్యతాయూతంగా వ్యవహరించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసులుయాదవ్, నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖాధికారి, సూపర్వైజర్లు, సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చెల్లాయపాళెం సచివాలయం తనికీ చేసిన సిఇఒ



**బుచ్చి మే 17 ప్రభాతవార్త** మండంలోని చల్లాయపాళెం సచివాలయాన్ని సిఇఒ చిరంజీవి ,ఎంపిడిఒ నరసింహారావుతో కలిసి ఆఖస్మిక తనీఖి చేశారు. అలాగే గ్రామంలోని షెడ్లను ఆయన పరిశీలించారు. నవరత్నాలలో ప్రకటించిన ప్రతి పథకం పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పథకాలు తెలియజేయాలని ఆయన సూచించారు. ప్రజలకు సచివాలయ సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు .

# ప్రజలందరికి వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**కొండాపురం, మే 17 ప్రభాతవార్త** ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం ద్వారా ప్రజలందరికి వైద్యం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ విధానాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యం.హరి నారాయణన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ కందుకూరు సబ్‌కలెక్టర్ శోభికతో కలిసి కొండాపురం మండలంలో విస్తృతంగా పర్యటించారు. తొలుత కొండాపురం మండలం ఆదిమూర్తిపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానంలో గ్రామస్తులకు అందిస్తున్న సేవలను, నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యాన్ని చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ డాక్టర్ విధానాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామాలలో కుటుంబ డాక్టర్ విధానంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నప్పుడు గ్రామస్తులకు ముందస్తు సమాచారం ఇవ్వడం వల్ల గ్రామస్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటారని వైద్యులకు సూచించారు. రక్తహీనత కలిగిన చిన్నారులు, మహిళలు, గర్భిణీ స్త్రీలపై, షుగర్ వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు చేసుకునేందుకు వచ్చిన గ్రామస్తులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మినీ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడి నుండి కొండాపురం ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేస వున్న జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. ఈ పాయింట్ నుండి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు. వేసవిలో మండల ప్రజలకు అందించాల్సిన వైద్య సేవలు, జాగ్రత్తలు ఎలా వివరించాలో వైద్య సిబ్బందికి సూచించారు. అక్కడ నుండి నేకునాంపేట జెడ్పీ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి గంగా భవాని, తహశీల్దార్ హుస్సేన్, ఎంపిడివో బ్రహ్మయ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణపై ఎస్పీ సమీక్ష



**నెల్లూరు(క్రైం), మే17 ప్రభాతవార్త** నెల్లూరులో ట్రాఫిక్ నియంత్రణపై జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమళేశ్వర రెడ్డి నెల్లూరు ట్రాఫిక్ మరియు పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. పోలీసు మీని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో ఎస్పీ తిరుమళేశ్వర రెడ్డి మాట్లాడుతూ టౌన్‌లోని ప్రతి ప్రాంతాన్ని గూర్చి కూలంకషంగా చర్చిస్తూ, ట్రాఫిక్ రెగ్యులేషన్‌ను క్షుణ్ణంగా వివవించారు. ట్రాఫిక్ ఎక్కువగా వుండే మద్రాస్ బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్, ప్రాంతాలలో ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఇందుకు సంబందించి పలు సూచనలను అధికారులకు సూచించారు. ప్రజల దృష్టి ఎక్కువగా ట్రాఫిక్ పోలిసుల విధులపైనే వుంటుందని, ట్రాఫిక్ పోలిసుల విధి నిర్వహణపై పోలిసు శాఖ ప్రతిష్ట ఆధారపడి వుంటుందన్నారు. రాంగ్ రూట్‌లో వెళ్లే వాహనాలపై ఈ ఛలానాల ద్వారా ఆపరాధ రుసుము విధించాలని ఆదేశాలు జారీ చేశారు. ఆధిక శబ్దాలతో తిరిగే వాహనాలను గుర్తించి వాటి సైలెన్స్‌ర్లు వేరు చేయాలన్నారు. నగరంలో పార్కింగ్ ప్రదేశాలను గుర్తించాలి కోరారు. నెల్లూరు నగరం జిల్లా కేంద్రమే కాక వాణిజ్యపరంగా కేంద్రంగా వుండటం, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు కేంద్రంగా వుండటంతో ట్రాఫిక్ నిర్వహణ పోలీసులకు ఒక సవాలుగా వుంటుందన్నారు. భారి వాహనాలను ఎట్టి పరిస్థితులలో నగరంలోకి అనుమతించరాదని, విచ్చలవిడిగా తిరుగుతున్న వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించలన్నారు. ట్రాఫిక్ సిబ్బంది వారిని నియమించిన ప్రదేశాలలోనే వుండి ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను నియంత్రించాలని కోరారు. ఆదే సమయంలో అవినీతి ఆరోపణలను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా వున్నందున ఆరోగ్యంపై సిబ్బంది శ్రద్ద వహించాలన్నారు. సిబ్బంది కొరత, మౌళిక సదుపాయాలు, తదితర సమస్యలపై వుంటే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పలువురు డిఎస్పీలు, ట్రాఫిక్ సిఐలు, ఎస్ఐలు, వున్నారు.

# గడగడపకు మన ప్రభుత్వానికి విశిష్ట ప్రాధాన్యత



**పొదలకూరు మే 17 ప్రభాతవార్త** ఎక్కడ లేని విశిష్టమైన గడగడపకు మన ప్రబుత్వం కార్యక్రమాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యతతో చేపట్టారని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరుప మండలంలోని ఇనుకుర్తి గ్రామంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామస్తులు మంగళహారతులతో కాకాణి గోవర్ధన్‌రెడ్డి ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏ ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా పేదల సమస్యలు ప్రతి ఒక్కరి బాధలు తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం పేరిట సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన కార్యక్రమం ఎంతో విశిష్టమైనదని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఇనుకుర్తి గ్రామంలో ఈకార్యక్రమంలో పాల్గొనడంతో ఎస్‌టి కులానికి చెందిన పలువురు తమికి ఇళ్ళు కల్పించాలని కోరారని ఆయన తెలిపారు. ఇప్పటికే పొదలకూరు మండలంలో 6 వేల ఇండ్లను నేర్మించేందుకు చర్యలు చేపట్టామని ఈ గిరిజనులు కూడా ఇండ్లు మంజూరు చేసేందుకు తప్పక కృషి చేస్తానని ఆయన హామి ఇచ్చారు.

దేశంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదని ఆయన అన్నారు.

## రెవిన్యూ హద్దురాళ్ళు పరిశీలన

**సైదాపురం మే 17 ప్రభాతవార్త** మండల పరిధిలోని జోగిపల్లి గ్రామంలో రెవిన్యూ రీ భూ సర్వేకి సంబందించి ఏర్పాటు చేసిన హద్దురాళ్ళును నెల్లూరు ఆర్‌డిఒ మలోలా బుదవారం పరిశీలించారు. అనంతరం మండల కేంద్రమైన సైదాపురంలోని సచివాలయం -1 ను ఆఖస్మికంగా తనీకి చేశారు. ఈ ఈ సందర్భంగా ఆయన హాజరుపట్టికలను పలురికార్డులను పరిశీలించారు. అదే విధంగా మొలకల పూండ్ల గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 376 ,453,455,456, 448లో ఏర్పాటు చేస్తున్న లేవుట్‌లను పరిశీలించారు. ఆయన వెంట తహసిల్దారు విజయలక్ష్మీ, ఎంపిడిఒ ఎం .వెంకటేశ్వర్లు, డిప్యూటి రీ సర్వే తహసిల్దారు ప్రసాద్, సర్వేయర్ హాజరత్తయ్య, ఆర్ఐ, విఆర్ఓలున్నారు.



# నందివాహనంపై కొలువుతీరిన కామాక్షితాయి



**బుచ్చి మే 17 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని జొన్నవాడ గ్రామంలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి నందివాహనపైన భక్తులకు దర్శనమిచ్చారు. పరమేశ్వరుడికి ప్రీతిపాత్రమైన వాహనం నందివాహనం ఈ వాహనంపైన స్వామి వారు అమ్మవారు భక్తులకు దర్శనమివ్వగా భక్తులు నందిసేవ ఉత్సవంలో అమ్మవారిని స్వామి వారిని దర్శించుకొని పరవశించారు. స్వామి వారిని గజమాలలతో అలంకరించారు. మేళతాళాలు, పెద్ద ఎత్తున బాణాసంచిని కాలుస్తు స్వామి వారి గ్రామోత్సవం సాగింది. ఉదయం స్వామి వారు గిన్నెభిక్ష ఉత్సవంలో భక్తులకు దర్శనమిచా ్చరు. వెండినందిసేవ ఉభయకర్తలుగా నూకలపాటి రంగమ్మ, స్పెసిఫిక్ ఎండోమెంట్ వారు వ్యవహారించారు. గిన్నెభిక్ష ఉత్సవానికి నెల్లూరుకి చెందిన అడ్వికేట్ సి విక్రమ్ వ్యవహారించారు. కార్యక్రమాలను ట్రస్టుబోర్డు చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, ట్రస్టుబోర్డు మెంబర్లు తిరువాయి పాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, తిరుమూరు సుప్రజ, బట్టేపాటి విజయమ్మ, ఆమూలరు విమల, గుంటూరు కామేశ్వరీ, కాగొల్లు పద్మ, ముంగర శివకుమార్, శ్రీశైలం శశిశేఖర్‌శర్మ పర్యవేక్షిస్తున్నారు ,

**నేడు రథోత్సవం** శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రజలు పాల్గొని స్వామి వారిని అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు పిలుపునిచ్చారు.

## కామాక్షితాయి సన్నిలో ప్రత్యేక పుష్పాలంకరణ



**బుచ్చి మే 17 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఆలయంలో ప్రత్యేకంగా పూలంగిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నెల్లూరుకి చెందిన వైసిపి నాయకులు నూనె మల్లికార్జునయాదవ్ కుటుంబసభ్యులు వ్యవహారించారు. ఆలయంలో, వెలుపల అత్యంత సుందరంగా పూలతో అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్య క్రమంలో ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

## బాధితుడికి కాకర్ల ట్రస్టు ఆర్థిక సహాయం



**ఉదయగిరి మే 17 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని బండ గానిపల్లి పంచాయితీకి చెందిన పరిగి సుబ్బరాయుడు ఇటీవల ప్రమాదానికి గురైయ్యా డు.ప్ర మాదంలో తన రెండు చేతులను పోగొట్టుకొని ఆత్మకూరులోని ఒ ప్రవేటు వైద్యశాల నందు చికిత్స పొందుతున్న విషయం కాకర్ల చారిటబుల్ ట్రస్టు అధినేత కాకర్ల సురేష్ తెలుసుకొని మానవతా దృక్పదంతో అతనికి 10 వేల రూపాయాలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈకార్యక్రమంలో ట్రస్టు సభ్యులు,సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య, తదితరులు పాల్గోన్నారు.

## మండలాల వారిగా టిడిపి కమీటిలు ఏర్పాటు



**ఉదయగిరి మే 17 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని చెంచలబాబుయాదవ్ అతిధి గృహంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెంచలబాబుయాదవ్ విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు రాజమండ్రిలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహాసభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారాచంద్రబాబునాయుడు పార్టీ నాయకులకు క్యాడర్‌కి కొన్ని బాద్యతలు అప్పగించారని తెలిపారు.ఆయన చేసిన సూచనల మేరకు మండలాలా వారిగా కమీటిలు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి మండలంలో 14 కమీటిలు ప్రతి సామాజిక వర్గం నుండి ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే లోకేష్‌బాబు వంద రోజులు పూర్తి చేసుకున్న పాదయాత్ర ప్రజలలో విశేషమైన ఆదరణ లబిస్తుందని ఆఆదరణ చూడలేని వైసిపి ప్రభుత్వం జివో నెంబర్ 1 అనే పనికమాలిని జీవో తీసుకొని వచ్చిందని న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో చెంపపెట్టు అయిందని తెలిపారు.రాబోయే రోజులు తెలుగుదేశం పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బయ్యన్న, సందానీ,రవీంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

**వింజమూరు,మే17ప్రభాతవార్త:** వింజమూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 19వ తేదీన కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో కావలి డివిజన్ పరిధిలోని జరిగి ఉదయం 9గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎ.కిస్తీపురం, చౌడవరం మెయిన్, గమ్మళ్ళపాళెం బిసి అంగన్‌వాడీ కేంద్రాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పక హాజరు కావాలని ఐసిడిఎస్ సిడిపిఒ పద్మజాకుమారి తెలిపారు. కందుకూరు డివిజన్ పరిధిలోని కొండాపురం హెచ్‌డబ్ల్యు కేంద్రానికి సంబంధించిన అభ్యర్థులు కందుకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో ఉదయం 9గంటలకు ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు.

## చేజర్ల ఎఇగా హరీష్

**చేజర్ల,మే17ప్రభాతవార్త:** చేజర్ల మండల అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఆదూరుపల్లి సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ పొంగూరు హరీష్ ను నియమిస్తూ జిల్లా అధికారుల నుంచి ఉత్తర్వులందాయి. ఇప్పటివరకు మర్రిపాడు ఎఇ జయరామిరెడ్డి చేజర్ల మండల ఇన్‌చార్జ్ ఎఇగా వ్యవహరిస్తున్నాడు. పనుల భారం ఎక్కువగా ఉండడం వలన ఆదూరుపల్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరీష్‌కు చేజర్ల మండల ఎఇగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. నాడు-నేడు పనులతోపాటు మండలంలో పంచాయతీరాజ్ శాఖలో జరుగుతున్న అన్ని రకాల పనులను పర్యవేక్షించాల్సి ఉంది.

## పోలంరెడ్డి వెంకురెడ్డికి నివాళులు అర్పించిన టీడీపీ నాయకులు



కొడవలూరు మే 17 ప్రభాతవార్త: కోవూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తండ్రి పోలంరెడ్డి వెంకురెడ్డి మరణవార్త కోవూరు నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, వారి అభిమానులు బుధవారం కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాసం చేరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు ధర్మవరం సుబ్బారావు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్ పలువురు జిల్లా డీడీపి నాయకులు పాల్గోన్నారు ఈ సందర్భంగా అయన పార్థవదేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన అంతిమ యాత్రలో నియోజకవర్గం టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు బంధుమిత్రులు తదితరులు పాల్గోన్నారు.

## 19న అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

**బుచ్చి మే 17 ప్రభాతవార్త:** కోవూరు ఐసిడిఎస్ ప్రాజక్టు పరిధిలోని బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కాళాయకాగోల్లు పంచాయతీ పరిదిలోని కాళాయకాగొల్లు ఎస్‌టి అంగన్‌వాడీ సెంటర్‌లో సహాయకురాలు పోస్టు ఖాళాగా ఉందని ఏసిడిపి అరుణ తెలిపారు.దీనికి సంబంధించి దరఖాస్తు చేసుకున్నవారు 19 వ తేది ఉదయం 9 గంటలకు నెల్లూరు ఆర్‌డిఒ కార్యాలయం కు హాజరు కావాలని ఆమె తెలియజేశారు.

## మెట్టుకూరి సమావేశానికి నేతల డుమ్మా

**జలదంకి,మే17,ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ వైకాప పరిశీకుడు మెట్టుకూరి ధనుంజయరెడ్డి బుధవారం మండలంలోని సోమవరప్పాడులో నిర్వహించిన పార్టీ సమావేశానికి పలువురు ముఖ్యనేతలు గైర్‌హాజరవడం చర్చనియాంశమైంది.మండల ఉపాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డిగుర్రం జగ్గయ్య,తిమ్మసముద్రం సర్పంచ్ రావి ప్రసాద్,మేజర్ బ్రాహ్మణక్రాక,చోడ వరం,చినక్రాక, మండలపార్టీ అధ్యక్షుడు చేవూరి జనార్దనరెడ్డి గ్రామానికి చుట్టుప్రక్కల ఊర్లయిన కృష్ణాపాడు,కొత్తపాళెం తదితర గ్రామాలనేతలు హాజరుకాకపోవడం ఇక్కడ గమనార్హం.కేవలం జనార్దనరెడ్డి మండలపార్టీ పగ్గాలు చేపట్టినప్పటినుంచి ఆయన పెంచి పోషించిని కొద్దిమంది చోటానేతలే హాజరవడం పార్టీదొల్లతనాన్ని బయ టపెట్టిందని పలువురు పెదవి విరుస్తున్నారు.అంతేకాకుండ పార్టీకి ఆయువుపట్టైన దళితవర్గాలకు చెందిన నేతలు,బలహీనవర్గానేతలు అటువైపుకూడా తొంగిచూడకపోవడం వెనుక ఆంతర్యమేమిటని చర్చ జరు గుతుంది.మండలకేంద్రమైన జలదంకిలో మంచి పట్టున్న ఇస్కా మదన్‌మోహన్‌రెడి,ఎస్. వి.శేషారెడ్డి ,కోర్సి పాటి.రామిరెడ్డిలకు పిలుపుకూడా లేదని ఇది ఎంతమాత్రం పార్టీకి మేలుచేసే చర్యకాదని వారి వర్గీయులు వేలెత్తిచూపిస్తున్నారు.గత ఎన్నికల్లో పార్టీకి 8వేల పైచిలుకు మెజారిటీ సంపాదించి పెట్టిన కంచు కోట మండలంలో ఇలా పార్టీ లుకలుకలుగా వుండడానికి ఎవరు కారణమని పరిశీలకుడు మెట్టుకూరి దీనిపై దృష్టి సారిస్తే కొంతలో కొంత సర్దుకునే చాన్స్ వుంటుందని పార్టీ శ్రేణులు అభిప్రాయ పడుతుండడం ఇక్కడ గమనార్హం.

# పేకాట ఆటగాళ్ల గుండెల్లో దడ పుట్టించిన పోలీస్




**కావలి, మే 17 ప్రభాతవార్త** పేకాట స్థావరంపై పోలీస్ బలగాలు ఆకస్మిక దాడులు నిర్వహించాయి. పేకాట ఆటగాళ్ళ గుండెల్లో పోలీసులు దడ పుట్టించారు.ఈ దాడిలో 2 లక్షల 90 వేల 360 రూపాయలు నగదు, రెండు కార్లు, రెండు మోటార్‌బైక్‌లు, 13 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని 13 మందిని అరెస్ట్ చేసి తీవ్ర సంచలనం సృష్టించారు.కావలి డిఎస్పీ కార్యాలయంలో బుధవారం రాత్రి 9.30 గంటలకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కావలి డిఎస్పీ వెంకట రమణ పట్టుకున్న నగదును, అరెస్ట్ చేసిన 13 మందిని చూపించి వివరాలు వెల్లడించారు. కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలం కమ్మపాళెం గ్రామంలో ఒక పూరిపాకలో భారీ స్థాయిలో పేకాట జరుగుతుందున్న సమాచారాన్ని తెలుసుకొని కావలి రూరల్ సిఐ యం.రాజేష్, బిట్రగుంట ఎస్ఐ ఆది లక్ష్మిలు పోలీస్ సిబ్బందితో బుధవారం సాయంత్రం ఆకస్మిక దాడులు నిర్వహించారని డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. బట్టేపాటి ప్రభాకర్‌నాయుడు ఆధ్వర్యంలో లోపల, బయట పేకాట ఆడుతుండగా పోలీసులు చుట్టుముట్టారన్నారు. 13 మందిని అదుపులోకి తీసుకున్నారన్నారు. వారి వద్ద వున్న 2 లక్షల 90 వేల 360 రూపాయల నగదు, పేక ముక్కలు, రెండు కార్లు, రెండు బైక్‌లు, 13 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన సంఘవిద్రోహ శక్తుల్ని పోలీస్ ఉక్కు పాదంతో అణిచివేస్తామన్నారు. జూదరులు ఏ స్థాయిలో వున్నా వదిలిపెట్టేది లేదన్నారు. పేకాట, గంజాయి, క్రికెట్ బెట్టింగ్ ఆటగాళ్ల ఆటకట్టిస్తామన్నారు.

అరెస్ట్ అయిన 13 మంది వీరే...

పేకాట స్థావరంపై దాడి చేసిన సంఘటనలో పట్టుబడిన 13 మంది వ్యక్తుల వివరాలు తెలిపారు. నెల్లూరు కొండాయపాలెంకు చెందిన కట్టా పోలయ్య, ఒంగోలు పట్టణం హౌసింగ్ బోర్డుకు చెందిన మల్లెల బాబులు, నెల్లూరు పట్టణం పొదలకూరు రోడ్డుకు చెందిన వేలూరి రవీంద్ర, సత్యనారాయణపురంకు చెందిన వల్లెపు వెంకటేశ్వర్లు, నీలగిరిసంఘంకు చెందిన రసపుత్ర లక్ష్మినారాయణ, కొండా యపాలెంకు చెందిన సోదిబోయిన త్రిలోక్‌రాజ్, కందుకూరు పట్టణానికి చెందిన సింహాద్రినగర్ నివాసి తన్నీరు బ్రహ్మయ్య, ఇదే పట్టణం పోతురాజుమిట్ట తలపనేని మనోజ్‌కుమార్, కావలి మండలం రుద్రకోట గ్రామానికి చెందిన నెల్లూరు సతీష్, నెల్లూరు పట్టణం శ్రీనివాసనగర్‌కు చెందిన చప్పిడి వెంకటేశ్వర్లు, ఇదే పట్టణం కుక్కలగుంటకు చెందిన షేక్ షఫీ, కోవూరుమండలం సలుచింతలకు చెందిన బత్యా శివకుమార్, బోగోలు మండలం కమ్మపాళెంకు చెందిన బట్టేపాటి ప్రభాకర్‌నాయుడులను అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ వెంకట రమణ తెలిపారు.

# బుచ్చి సిహెచ్‌సికి ఇసిజి మిషన్ బహుకరణ



**బుచ్చి మే 17 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెంలోని సిహెచ్‌సికి దొడ్ల రుక్మిణిమ్మ, వరదారెడ్డి చారిటబుల్ ట్రస్టు (చెన్నై) వారు ఇసిజి మిషన్ బహుకరించారు.ఈ మిషన్ నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి డాక్టర్లకు అందజేశారు.ఈ సందర ్భంగా కోదండరామిరెడి ్డ మాట్లాడుతు సిహెచ్‌సికి ఎల్లవేళలా తమ సహాయసహాకారాలు ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్,డాక్టర్లు వారికి ప్రత్యేకంగా

# వాలంటీర్లకు ఇంటర్వ్యూ నిర్వహించిన ఎంపిడివో

**ఉలవపాడు,మే17,ప్రభాతవార్త:** బుధవారం ఉదయం 11గంటలకు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి మరియు మండల తహశీల్దార్ వాలంటీర్స్ ఇంటర్వ్యూలు నిర్వహించారు.దీనికి సంబంధించి7సచివాలయాల పరిధిలో 7వాలంటీర్ల ఖాళీలకు కొరత గతనెల 9వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా ఇంటర్వ్యూలు నిర్వహించడమైనది. భీమవరం2,చాగళ్లు, చాకిచర్ల,కరేడు1, కరేడు2, రామాయపట్నం, ఉలవపాడు2 ,గ్రామస చివాలయాల నుండి ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాజరు కావడం జరిగింది.ఈ ఇంటర్వ్యూల్లో ఎంపిడివో ఎల్.చెంచమ్మ,తహశీల్దార్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.



# కోవూరు అభివృద్ధి విషయంలో చర్చకు సిద్ధం

కోవూరు, మే 17ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఏమి చేశారో చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని కోవూరు జనసేన నాయకులు పేర్కొన్నారు, కోవూరులోని జనసేన పార్టీ కార్యాల యంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో శాశ్వతమైన అభివృద్ధి ఏమైనా చేశారా అని ప్రశ్నించారు. పాటూరుకు వెళ్లే దారిలో వర్షాలు వచ్చినప్పుడు కలుజు మీదుగా ప్రయాణించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న ప్రసన్నకుమార్‌రెడ్డి ఇక్కడ బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదించినా అది ఏమైందన్నారు. కోవూరులో ఉన్న షాదీ మంజిర్ మరమ్మతులతో మంచాన పడింది. పేద ముస్లింలు పెళ్ళిళ్లు చేసుకోవాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముస్లిం విద్యార్థులకు ఈ ప్రాంతంలో మదరస విద్యాలయం లేదు. ఎంతసేపటికి ఇసుక, గ్రావెల్, మట్టి దోపిడీ తప్ప నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమన్నారు. తాము ఎప్పుడూ అసెంబ్లీ టైగర్ శ్రీని వాసులురెడ్డిని ఏనాడు కూడా విమర్శించలేదన్నారు. ఆయన ప్రజల దేవుడని, మేము ఎప్పుడూ కూడా ఆయనను తలుచుకుంటూనే ఉంటామన్నారు. శ్రీనివాసులురెడ్డికి, ప్రసన్నకుమార్‌రెడ్డికి అభివృద్ధి పనుల విష యంలో చాలా పోలికలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రసన్నకుమార్‌రెడ్డి జనసేన పార్టీ పైన, తమ అధినేత పైన విమర్శలు చేయడం మానుకుని కోవూరు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ నసేన నాయకులు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం. మున్వర్ బాషా, నేతలు ఎస్ పవన్, షేక్ అల్తాఫ్, మాధవరావు, తన్మయ్, ఉన్నారు.




# అధిష్టానం నిర్ణయం మేరకు అందరు కంకణబద్ధులై పనిచేయాలి

**జలదంకి, మే17, ప్రభాతవార్త:** నేను నియోజకవర్గ పార్టీ పరిశీలకుడిని మాత్రమే అదిష్టానం నిర్ణయంమేరకు అందరం కంకణబద్ధులై పనిచేసి మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగ చేసుకుందామని ఉదయగిరి నియోజకవర్గ వై.కా.ప పరిశీలకుడు మెట్టుకూరి ధనుంజయరెడ్డి పిలుపునిచ్చాడు.బుధవారం జలదంకి మం డలం సోమవరప్పాడులో మండల పార్టీ అధ్యక్షుడు చేవూరి జనార్ధనరెడ్డి నివాసంలో మండలపార్టీ సమావేశం జరిగింది దీనిక హాజరైన మెట్టుకూరి మండలంలో పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలగూర్చి తెలియ జేశాడు. వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రసందర్భంగ ప్రజల కష్టాలు,నష్టాలు స్వయంగచూశాడని ము ఖ్యమంత్రి పీఠం చేపట్టిన వెంటనే ఇచ్చిన హామీలమేరకు వాటి అమలులో ప్రత్యేకశ్రద్ధకనపరచి నెరవే రుస్తున్నాడన్నారు .అభివృద్ధి,సంక్షేమపదకాలు అందిస్తు అందరి మన్ననలను పొందుతున్నా రన్నా రు.దేశంలో,ఏరాష్ట్రంలోకూడా ఇంత సంక్షేమం చేస్తున్న సి.ఎంఎవరు లేరని తెలియ జేశాడు.వృద్ధా ప్య,వితంతు,వికలాంగ పెన్షన్లతోపాటు, విద్యపై దృష్టిపెట్టి నాడు,నేడు పదకంతో సర్కారు బడులను కార్పోరేట్ పాఠశాలలకంటే మిన్నగ తీర్చిదిద్ది,మెరుగైన విద్యను అందించేందుకు ప్రత్యేకచర్యలు తీసుకున్నారని అన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించడంతోపాటు,రైతుశ్రేయస్సుకై రైతు బరోసా కేంద్రాలు పేర్పాటుచేసిన ఘనత మన జగనన్నదేనని వివరించారు.ఇదేవిదంగ మండలంలో మళ్ళీ,మళ్ళీ పర్యటించి అందరితో కలవడంతోపాటు పార్టీలో ఒక నూతన ఉత్సాహం నింపేప్రయత్నం చేస్తా నని మెట్టుకూరి స్పష్టంచేశాడు.మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిర ,అన్నారెడ్డి చంద్రా రెడ్డి,నేతలు పులిమి బాబుల్‌రెడ్డి,గద్దే బ్రహ్మయ్య,మరళి,చామదల ప్రసాద్,గోపన్నపాళెం సర్పంచ్ గంటు వెంకారెడ్డి, గట్టుపల్లి ఉపసర్పంచ్ గుమ్మలంపాటి సుబ్బారావు తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు

**కలువాయి మే 17 ప్రభాతవార్త:** కలువాయి మండలంలోని కొత్త బద్వేలు, దాసరిపల్లి, అంగన్‌వాడీ సహాయకులకు నేడు ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయం నందు మధ్యాహ్నం ఒంటి గంటకు ఇంటర్వ్యూలు జరగనున్నట్లు రాపూరు సిడిపిఒ జి.సునంద తెలిపారు. ఈ పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న అరు ్హలు ఒరిజనల్ సర్టిపికేట్స్ అదే విధంగా జెరాక్స్‌కాపీలతో కార్యాలయానికి హాజరుకావాలని సిడిపిఒ తెలిపారు.

## దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు

**సైదాపురం మే 17 ప్రభాతవార్త:** రాపూరు ఐసిడిఎస్ ప్రాజక్టు పరిధిలోని సైదాపురం మండలంలో ఒరుపల్లి గ్రామంలో ఖాళాగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర ్త పోస్టుకు కొమ్మిపాడు గ్రామంలోని అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 19 వ తేదిన నెల్లూరులోని ఆర్‌డిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని రాపూరు సిడిపిఒ సునంద తెలిపారు.ధరఖాస్తు చేసుకున్న వారు వారి యొక్క ఒరిజనల్ సర్టిఫికేట్స్ జిరాక్స్ కాఫీలు కాల్ లెటర్స్‌తో రావాలని అన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి



**సీతారామపురం మే 17 ప్రభాతవార్త:** సీతారామపురం మండలంలోని బోడ సిద్దాయ్యపల్లి గ్రామంలోవర్రా శ్రీనివా సులు అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడాడ్డడు.విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ కిషోర్‌బాబు ఘటనా స్దలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలిం చారు.అనంతరం ఆయన వివరాలు తెలిపారు.బోడసిద్దాయ్యపల్లి గ్రామానికి చెందిన వర్రా శ్రీనివాసులు (35) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన జోడు వెంకటలక్ష్మి అనే ఆమెపై తరచు గొడవ పడుతు ఉండేవాడని అదే క్రమంలో బుదవారం వారి మద్య గొడవలు జరిగాయని ఈనేపద్యంలో వెంకటలక్ష్మీ పోలీస్‌స్టేషన్ నందు ఫిర్యాదు చేయడానికి వస్తున్న తరుణంలో ఆమె తోగొడవకు దిగిన శ్రీనివాసులు భయంతో ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దళితులు, గిరిజనులకు కూడా ఆర్థిక సహాయం అందించండి




**బిట్రగుంట, మే 17 ప్రభాతవార్త** రాష్ట్రంలో దళిత, గిరిజన కార్పొరేషన్‌ను రద్దు చేసి ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రుణాలు అందించని వారందరికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం జగనన్న బటన్ నొక్కి అందించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. బోగోలు మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట దళితులు, గిరిజనుల సమస్యలపై ధర్నా నిర్వహించారు. రాష్ట్రం లో మత్స్యకారులందరికి ఆర్థికంగా ఇబ్బందుల్లో వున్నారని పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళితులు, గిరిజనులను కూడా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల చుక్కల భూముల్లో కూడా నిషేధం తొలగింపులో దళితులు, గిరిజనులకు ఎలాంటి లాభం చేకూరలేదని ఎస్సీ,ఎస్టీ భూముల్లో వారసత్వంగా సాగు చేసుకున్న వారికి పాసుపుస్తకాలు అందించాలని తద్వారా పంట రుణాలు పొందేందుకు బ్యాంకుల్లో వెసులుబాటు వుంటుందన్నారు. ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించకపోగా 27 సంక్షేమ పథకాలు రద్దు చేశారని దీని వల్ల న్యాయం చేయకపోతే త్వరలో దళిత, గిరిజనుల సత్తా ఏమిటో ఎన్నికల్లో చూపుతామని ఆయన హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్‌కు అందజేశారు.

## కొండబిట్రగుంటలో మా బడికి రండి వినూత్న కార్యక్రమం ప్రారంభం




**బిట్రగుంట, మే 17 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు బుధవారం మండల విద్యాశాఖాధికారి వి.జయంతిబాబు మా బడికి రండి అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం.ప్రసాదరావు ఆధ్వర్యంలో రూపొందించబడిన ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఎంఇవో ఆవిష్కరించడంతో పాటు గ్రామంలో ప్రతి ఇల్లు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో బడి ఈడు పిల్లలందరు పాఠశాలలో చేరాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పాతబిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.గంగాధర్‌రావు, ఉపాధ్యాయులు దేగా విజిత, సిఆర్‌పిలు రవిబాబు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అల్లిమడుగు సచివాలయం తనిఖీ



**బిట్రగుంట, మే 17 ప్రభాతవార్త** బోగోలు మండలం అల్లిమడుగు గ్రామ సచివాలయాన్ని బుధవారం మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు సిబ్బంది పనితీరుపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా పాలనాపరమైన అంశాలపై పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీప్రసన్నతో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల శాతాన్ని గణనీయంగా పెంచాలి



**కోవూరు, మే 17ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులకు సంబంధించి కూలీల శాతాన్ని ఘననీయంగా పెంచేలా డ్వామా సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న డ్వామా సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీ పనులకు వచ్చే వారిని గుర్తించి వారందరికీ జాబ్ కార్డులు ఇచ్చేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ పథకం కింద చేపట్టే పనులను గుర్తించి అంచనాలు తయారు చేసి పంపాలన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఉదయం వేళల్లో కూలీలంతా పనులకు వచ్చేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. హాజరు శాతాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. కూలీల శాతాన్ని పెంచే విషయంలో నిర్లక్ష్యం చూపడం తగదని హెచ్చరించారు. డ్వామా ఏపీవో సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## ఈ నెల 19న అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు



కోవూరు, మే 17ప్రభాతవార్త : కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టుకు సంబంధించి కోవూరు, విడవలూరు, బుచ్చి మండలాలకు సంబంధించి ఖాళీగా ఉన్న పో స్టులకు దరఖాస్తు చేసుకన్న అభ్యర్థులు ఈ నెల 19న ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోవూరు సీడీపీవో జ్యోతి తెలిపారు. కోవూరులోని ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం ఆమె మాట్లాడు తూ విడవలూరు మండలం ఊటుకూరు పంచయతీ ఊటుకూరు మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్త, కోవూరు మండలం వేగూరు వసంతపురం అంగన్‌వాడీ సహాయకురాలు, బుచ్చిరెడ్డిపాలెం మండలం కాళయకాగొల్లు ఎస్టీ అంగ న్‌వాడీ సహాయకురాలు, విడవలూరు మండలం రామతీర్థం పంచాయతీ ఎస్టీ అంగన్‌వాడీ సహాయకురాలు, వరిణి -1 అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులకు ఈ నెల 19 ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. బుచ్చి రెడ్డిపాలెం , కోవూరు మండలాలకు సంబంధించిన దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నెల్లూరు ఆర్డీవో ఆఫీస్ లోనూ, విడవలూరు మండలానికి సంబంధించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కావలి ఆర్డీవో ఆఫీస్‌లోనూ ఈ నెల 19న ఉదయం 9 గంటలకు హాజరు కావాలన్నారు.

## అంత్యక్రియలకు జలజీవన్ మిషన్ చైర్మన్ వితరణ



కోవూరు, మే 17ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీకి సంబంధించి నేతాజీనగర్ ప్రాంతంలో నిరుపేద గిరిజన కులానికి చెందిన మహిళ మృతిచెందింది. ఆమె అంత్యక్రియల నిమిత్తం అవసరమైన నిధులను జలజీవన్ మిషన్ చైర్మన్ గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.

## అభివృద్ధి పనులకు తీర్మానాలు



**జలదంకి,మే17,ప్రభాతవార్త:**15వ ఆర్థిక సంఘ నిధులతో మండలంలో పలు అభివృద్ధిపనులు చేసేందుకు మండల సమావేవంలో తీర్మానించారు.స్తానిక ఎం.పి.డిఒ కార్యాలయ సమావేశపు హాలులో బుధవారం మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు. ఎం.పి.పి గోచిపాతల వెంకటరమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అవసరమైన పనులపై చర్చజరిపి తీర్మాంచేశారు. అధికారులు తమ శాఖలపరిధిలో జరుగుతున్న అభివృద్ధిని గూర్చి వివరించారు.వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండ తగుచర్యలు తీసుకోవాలని మండలాధ్యక్షుడు వెంకటరమణయ్య ఆర్.డబ్లు.ఎస్ ఎ.ఇ సతీష్‌కు సూచించారు.ఉపాదిహామీ పనులవద్ద కూలీలు వడదెబ్బబారీన పడకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఎ.పి.ఒకు తెలియజేశారు.ఈసమావేశంలో జట్.పి.టి.సి శివలీలమ్మ,ఉపాధ్యక్షురాలు మేకల ధనమ్మ ఎం.పి.డి.ఒ శ్రీధర్, తహసిల్దార్ పద్మావతి,ఎం.ఇ.ఒ శ్రీధర్,ఎం.పి.టి.సిలు,సర్పంచ్‌లు,పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో మిషన్‌లైఫ్ కార్యక్రమం




మర్రిపాడు,మే17ప్రభాతవార్త: మర్రిపాడులోని పెట్రోల్ బంక్‌వద్ద మర్రిపాడు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవీంద్రబాబు మిషన్‌లైఫ్ కార్యక్రమంలో భాగంగా ఇందనం వాడకంపై వాహనదారులకు , స్థానికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన ఈకార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్నా మన్నారు. పెట్రోల్, డీజిల్ తక్కువగావాడితే కలిగే ప్రనయోజనాలను తెలిపారు. అనంతరం పెట్రోల్ బంకుల్లో ఉన్న చెత్తాచెదారాన్ని సిబ్బందితో కలసి శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది , పెట్రోల్‌బంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాలంటీర్ల మహానాడు భాగంలో ఇంటూరి రాజేష్‌కు స్థానం



కందుకూరు,మే17ప్రభాతవార్త: టిడిపి ఆధ్వర్యంలో ఈ నెల 26,27,28 తేదీల్లో రాజమంమండ్రిలో మహానాడు జరుగనున్నది.ఈ కార్యక్రమ నిర్వహణలో భాగంగా వాలంటీర్లను ఏర్పాటు చేశారు.వారి పర్యవే క్షణలో కందుకూరుకు చెందిన నెల్లూరు పార్ల మెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్‌ను నియమిం చారు.ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అచ్చంనాయుడు వాలంటరీవిభాగ కార్యదర్శిగా రాజేష్‌ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రాజేష్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడిని కలిసి కృతజ్ఞతలుతెలి య జేశారు.ఎన్‌టిఆర్ శతజ యంతి వేడుకలు,మహానాడు కార్యక్రమా న్ని రాజమండ్రిలో ఘ నంగా నిర్వహించారు. రాజేష్‌ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రి సహకారంతోనే శీతల పానీయాలు పంపిణీ




**ముత్తుకూరు,మే17,ప్రభాతవార్త** మండల ఎంపీపీ గండవరం సు గుణ వ్యవసాయశాఖ మంత్రి కా కాణి గోవర్ధన్‌రెడ్డి సహకారంతో మండల కన్వీనర్ మెట్ట విష్ణువ ర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ముత్తుకూరు బస్టాంట్ సెంటర్లో వేసవితాపం దృ ష్టిలో ఉంచుకుని సీతల పానీయం పంపిణీ చేయడం జరిగింది. బు ధవారం చలివేంద్రం ప్రారంభిం చారు. ఆమె మాట్లాడుతూ వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని వృద్ధులు, పిల్లలు,గర్భవతులు బయట కు రావద్దని అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయట తిరగవద్దని ఆమె సూచించారు.ఆమె వెంట స్థానిక సర్పం చ్ లక్ష్మీ,వైసీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పాఠశాలలు తెరిచేలోగా బుక్స్ పంపిణీ పూర్తికావాలి



**కోవూరు, మే 17ప్రభాతవార్త :** అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జూన్ 12 పాఠశాలలు తెరిచే నాటికి జగనన్న విద్యాకానుకల పంపిణీ పూర్తికావాలని సర్వశిక్ష అభియాన్ ఏఎంవో జి. సుధీర్‌బాబు అన్నారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలసమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉన్న జగనన్న విద్యాకానుకల గోదామును బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాముకు లారీల ద్వారా వచ్చిన ఈ విద్యాకానుకలను తరగతి వారీగా ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా ఈ విద్యాకానుకలు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలతో పాటు నాణ్యతగా ఉం డాలన్నారు. ఈ విద్యాకానుకల పంపిణీ విషయంలో కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సీఆర్‌పీలకు ఆదేశించారు.మండల విద్యాశాఖ అధికారి రహీమ్, సీఆర్‌పీలు ఉన్నారు.

# ప్రభుత్వంపై అభియోగం పత్రం అందించిన బీజేపీ నేతలు



**నెల్లూరు మే 17, ప్రభాతవార్త-వైద్యం** వైపీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూరల్ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని నెల్లూరు రూరల్ ఎమ్మార్వోకి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాయకుడు కేసీ. రఘునాథరాజు చార్జిషీటును అందచేశారు. బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద రఘునాథరాజు అధ్యక్షతన బీజేపీ నాయకులు ధర్నా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా తమ ప్రభుత్వం చార్జిషీటు కార్యక్రమాన్ని చేపట్టిందని, అందులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని రఘునాథరాజు పేర్కొన్నారు. బీజేపీ జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతి నిధి కర్నాటి.ఆంజనేయరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్‌యాదవ్‌లు మాట్లాడుతూ జగన్ అధి కారంలోకి రాకమునుపు రూరల్ నియోజకవర్గంలో కేంద్రం ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆవాస్ యోజన పథకాన్ని టిడ్కో పేరుమార్చినా వాటిని కూడా పేదలకు ఇళ్ళను సైతం ఇప్పటి వరకు అందించిన పాపాన పోలేదని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రస్తుతం ఇళ్ళు శిధిలావస్థకి చేరుకున్నాయని వారు ఆరో పించారు. వైసీపీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రం లోనే కాక, జిల్లాల్లో కూడా అభివృద్ధి జరిగిన దాఖలాలే లేవన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను సైతం పూర్తిగా వైసీపీ నేతలు నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గంలోనే కాక రాష్ట్రవ్యాప్తంగా కూడా పట్టెడు మట్టి వేయలేదని, ఏపీలో దాడులు, హత్యలు, మానభంగాలు, దౌర్జన్యాలు, అరెస్టులు నిర్విరా మం గా వైసీపీ మంత్రులు, ఎమ్మెల్లేలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ అధికారదాహంతో ఇసుక, మద్యం, మ ట్టి, గ్రావెల్, సిలికాలను రాష్ట్రాలను దాటిస్తూ ప్రజా వనరులను దోచుకుంటున్నాడని వారు దుయ్యబట్టారు. జగన్ పాదయాత్రలో మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫల మైయ్యాడన్నారు. దాంతో రాష్ట్రవ్యాప్తంగా చార్జిషీటు పేరుతో బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అభి యోగపత్రాలను మండలస్థాయి నుండి ఆయా ప్రాంతాల్లోని పోలీసుస్టేషన్, ఎమ్మార్వో కార్యాలయాల్లో అం దించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ధర్నాలో నాయకులు మిడతల.రమేష్, మొగరాల.సురేష్, మండ్ల.ఈశ్వరయ్య, గడ్డం.విజయకుమార్, యర్రబోలు.రాజేష్, ఫణిరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్సీ.పెంచలయ్య, బీజేవైం జిల్లా అధ్యక్షుడు గుత్తా.అశోక్‌నాయుడు, చిలకపాటి.శ్రీనివాసులు, రవి, కిష్ణ, నాగేంద్ర, శ్రీనివాసులురెడ్డి, నక్కా.సత్యనారాయణ, గుంజి.శ్రీనివాసులు, మస్తానయ్యగౌడ్, లీగల్‌సెల్ దాసరి,రా జేంద్రప్రసాద్, మల్లి ఖార్జున్, వేణుగోపాల్, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## టైరు పగిలి అదుపుతప్పిబోల్తాపడిన మినీ ట్రక్



మర్రిపాడు,,మే17ప్రభాతవార్త: మర్రిపాడు మం డలం నెల్లూరు-ముంబాయి జాతీయరహదారిపై పొంగూరు కండ్రిక సమీపంలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నెల్లూరు నుండి మర్రిపాడుకు ఓ స్వీట్‌షాపుకు వస్తువులు తీసుకువస్తున్న మినీ ట్రక్ట్ వెనుక టైరు పగలడంతో అదు పు తప్పి నడిరోడ్డులో బోల్తా కొట్టింది. దీంతో అటుగా వెళుతున్న వాహనదారులు గమనించి మినీ ట్రక్ ముందు బాగానే ఉన్నాఅద్దం పగలగొట్టి డ్రైవర్ని బయటకు తీశారు. ప్రమాదం ఏమీ జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాద సమయంలో వాహన రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది . వాహనం నడిరోడ్డుపై పడి ఉండడంతో వాహన రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.

## నేత్రదానానికి ప్రజలు సహకరించాలి



కోవూరు, మే 17ప్రభాతవార్త : కోవూరు గృహ నిర్మాణ శాఖ ఏఈ డి. వెంకటేశ్వర్లురెడ్డి మాతృమూర్తి డి. రాజమ్మ బుధవారం మృతి చెందారు. కుటుంబ సభ్యుల సలహా మేరకు సుబాష్‌సేవా సంఘం అధ్యక్షుడు సురేష్‌రెడ్డి చొరవతో అంధత్వ నివారణ సంస్థకు నేత్రాలు అందించేలా తగు చర్యలు తీసుకున్నారు. ఈ సంస్థ నుం చి లాలేష్ బాలాజీ సింగ్, సురేష్‌రెడ్డిలు పాల్గొన్నారు. రాజమ్మ మృతదేహానికి మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు , సిబ్బంది పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

# కావలి అవసరాలకు తగ్గట్టుగా ప్రవీణ్ సూపర్ మల్టీ వైద్యశాల



**కావలి, మే 17 ప్రభాతవార్త** కావలి ప్రాంత ప్రజల అవసరాలకు తగ్గట్టుగా క్రిస్టియన్ మొదటి లైన్‌లో అన్ని వసతులతో ప్రవీణ్ సూపర్ మల్టీ స్పెషాలిటీ వైద్యశాలను ప్రారం భించడం ఎంతైనా అభినందనీయమని రాజ్య సభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డిలు తెలిపారు. కావలి పట్టణ క్రిస్టియన్‌పేట మొదటి లైన్‌లో అత్యాధునిక వసతులతో కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా నూతనంగా ప్రవీణ్ సూపర్ మల్టీ స్పెషాలిటీ వైద్య శాలను బుధవారం బీద మస్తాన్‌రావు, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రవీణ్ మల్టీ స్పెషాలిటీ వైద్య శాల అధినేత, ఆర్థో నిపుణులు డాక్టర్ బి.ప్రవీణ్‌కుమార్, ఆయన సతీమణి గైనకాలజిస్ట్ డాక్టర్ రాష్మి దంప తులు అన్ని వసతులతో నూతనంగా వైద్యశాలను నిర్మిం చడం ఎంతైనా అభినందనీయమన్నారు. చెన్నై, హైద రాబాద్ తదితర ప్రాంతాల్లోని కార్పొరేట్ వైద్యశాలకు ధీటుగా కావలిలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ వైద్యశాలకు ఆరోగ్యశ్రీ కూడా వుంద న్నారు. పెరుగుతున్న కావలి ప్రాంత జనాభాను దృష్టిలో పెట్టుకొని అన్ని వసతులతో వైద్యశాలను నిర్మించ డం వల్ల ఈ ప్రాంత ప్రజలు ఎక్కడికి వెళ్లాల్సి న పనిలేదన్నారు. డాక్టర్ ప్రవీణ్‌కు మంచిపేరు వుందన్నారు.

**పలువురు నేతలు ప్రారంభాలు...**తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు, టిడిపి నేతలతో వైద్యశాల ప్రారంభోత్స వంలో పాల్గొన్నారు. ఈ వైద్యశాలలోని ఒక వింగ్‌ను మాలేపాటి ప్రారంభించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కావలి డిఎస్పీ వెంకట రమణ, ప్రాసప్రవీణ అన్నదాత మణి, ఐయంఎ డాక్టర్లు, వివిధ పార్టీలకు చెందిన నేతలు, పట్టణ ప్రముఖులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆహుతులందరిని డాక్టర్ ప్రవీణ్ దంపతులు ఆహ్వానించారు.

## వడదెబ్బకు వ్యక్తి మృతి



**కందుకూరు,మే17,ప్రభాతవార్త** గత నాలుగైదు రోజులుగా కందుకూరులో ఉష్ణోగ్రతు 45డిగ్రీలకు పైగానే నమోదవుతుండటంతో ప్రజలు బయటకు రావాలంటేనే హడలెత్తిపోతున్నారు. అధిక ఉష్ణోగ్రతలతో వేడిగాలులు అధికమైయ్యాయి. ఈ నేపథ్యంలో కందుకూరు కనిగిరి రోడ్డులోని శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన ఇరువూరి మాలకొండయ్య(75) బుధవారం వడదెబ్బకు మృతిచెందా రు. మాల కొండయ్య మంగళవారం మధ్యాహ్నం నుండే తీవ్ర ఆయాసంతో అస్వస్థతకు గుంయ్యాడు. బుధవారం శ్వాసతీసుకోవడం కూడా ఇబ్బందికరంగా మారి ప్రాణాలు కోల్పోయాడు. మాలకొండయ్య మృతితో కుటుంబసభ్యులు శోకసంద్రంలో ముని గిపోయారు.

## మాస్టర్ ప్లాన్‌తో పెంచలకోనను అభివృద్ధి చేస్తాం



**రాపూరు,మే17ప్రభాతవార్త** మాస్టర్ ప్లాన్‌తో పెంచలకోన దేవస్థానాన్ని అభివృద్ధి చేస్తామని తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు,రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంటు బోర్డు చైర్మన్,వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. బుదవారం రాపూరుతెలుగుగంగ అతిధిగృహంలో యంఎల్‌సీ మేరిగ మురళీధర్‌తో కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పర్యాయం పెంచలకోన బ్రహ్మోత్స వాలలో ముందస్తుగా అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసి స్వామి వారి భక్తులందరికి స్వామి దర్శనాన్ని శులభతరం చేసినట్లుచెప్పారు. దీంతో స్వామి వారి ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందని తెలిపారు. త్వరలో పెంచలకోన దేవస్థానానికి మాస్టర్‌ప్లాన్ ఏర్పాటు చేసి భవిష్యత్తులో దేవస్థానం అవసరాలకు తగ్గట్టు నిర్మాణాలు చేపట్టి భక్తులకు పెద్ద ఎత్తున సౌకర్యాలు కల్పిస్తామనితెలిపారు. ముఖ్య మంత్రి నూతనంగా ఏర్పాటు చేసిన జగనన్నకు చెపుదాం 1902ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలనిరాంకుమార్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

**ఎంఎల్‌సీ ఇచ్చిన సియంకు ధన్యవాదాలు** తనకు స్థానిక సంస్థల యంఎల్‌సిగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి యంఎల్‌సీ మేరిగమురళీధర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం దండగ అని మాజీ సియం చంద్రబాబునాయుడు రైతులను ఎగతాళి చేశారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మాత్రం రైతులకు రైతు భరోసా, పంట నష్టపరిహారం,పంటల బీమాతో పాటు ప్రతి గ్రామంలో సచివాలయాలలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు కావలసిన ఎరువులు,పురుగుమందులు చౌకగా అందిస్తున్నట్లు తెలిపారు. దీంతో పాటు రైతు నష్టపోకుండా పండించిన ధాన్యాన్ని ధాన్యం కోనుగోలుకేంద్రాల ద్వారా కోనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మండల జెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి,రాపూరు బిట్ 1 సచివాలయం కన్వీనర్‌లు మాదమాల పిచ్చి రెడ్డి, దమ్మాయి రమణయ్య,ఆరీఫా బేగం,పలువురు సర్పంచ్‌లు, యంపిటీసిలు, పెద్ద ఎత్తున వైసిపి నాయకులు వున్నారు.

## యంపీడీఓ కార్యలయంలో వాలంటీర్ల పోస్టులకు ఇంటర్వూలు



**రాపూరు,మే17ప్రభాతవార్త** రాపూరు మండలంలో ఖాళీగా వున్న గ్రామ వాలంటీర్ల పోస్టులకు బుదవారం యంపీడీఓ కార్యలయంలో ఇంటర్వూ లునిర్వహిం చారు. మండలంలోని గిలకపాడు,గోనుపల్లి, తెగచర్ల, వేపి నాపి గ్రామాలలో మొత్తం 5 పోస్టులు ఖాళీగావుండగా 5 మంది ధర ఖాస్తు చేశారు. వీరిలో 4 గురు ఇంటర్వూలకు హజరైనారు. ఇంటర్వూలకు హాజరైన వారి విద్యా ధ్రువీకరణ పత్రాలను యంపీడీఓ వీర్రాజు పరిశీలించారు. వాలంటీర్ల ఎంపికకు సంబంధించిన తుది జాబితాను రెండు రోజులలో ప్రకటిస్తామని యం పీడీఓ తెలిపారు. యంపీడీఓ కార్యలయ సినియర్ సహాయకుడు పి. చంద్రశేఖర్ తదితరులు ఈ ఇంటర్వూలలో వున్నారు.

## సెలవులలో విజ్ఞానం పెంపోందించేలా వేసవి శిక్షణా శిభిరాలు



రాపూరు,మే17ప్రభాతవార్త వేసవి సెలవులలో విద్యార్దులలో విజ్ఞానం పెంపోందించేందుకు వేసవి శిక్షణా శిభిరాలు ఎంతో ఉపయోగ పడుతాయనిరాపూరు గ్రందాలయ అదికారిణి ధనమ్మ,సహాయకుడు వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణాతరగతులలో బాగంగా గ్రంధాలయానికి వచ్చిన విద్యార్దులకు బుదవారం ఆటల పోటీలు నిర్వహించారు. పరుగుపందెం,లెమన్ స్పూన్‌వంటి పోటీలు నిర్వహించి గెలుపోందిన వారికి ప్రోత్స హక బహుమతులు ఆందజేశారు. ప్రతి విద్యార్ది క్రమం తప్పకుండా గ్రంధాలయానికి వచ్చి వేసవి శిక్షణా తరగుతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఉపాదీ కూలీలకు గిట్టుబాటు కూలీ కల్పించాలి



సైదాపురం మే 17 ప్రభాతవార్త జాతీయ గ్రామీణ ఉపాధీ పథకంలో జాబ్‌కార్డులు కలిగిన కూలీలకు కొలతల ప్రకారం ఉపాధీ కల్పించి వారికి 272 రూపాయాలు గిట్టుబాటు అయ్యే విధంగా పనిచేయించాలని ఏపిడి శ్రీహరిరెడ్డి తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఎం.వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో టెక్నికల్ అసిస్టెంట్లకు ఫీల్డ్ అసిస్టెంట్లకు బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ఉదయం 6 నుండి పది గంటల వరకు పనులు నిర్వహించాలని తెలిపారు. కూలీలకు సంబంధించి వారికి ప్రత్యేక సౌకర్యాలు పని వద్ద కల్పించడం జరుగుతుందని తెలిపారు. జాబ్‌కార్డులు కలిగిన వారికి అవగాహన కల్పించి ఉపాధీపనులకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఒ మురళీ, తదితరులు పాల్గోన్నారు.

# 1.42 కోట్లతో అభివృద్ధిపనులు



**మనుబోలు,మే17,ప్రభాతవార్త:**గడప,గడపకు ప్రభుత్వ కార్యక్రమంలో ఏదైతే చెప్పామో నూటికి నూరుశాతం అమలుచేసే భాద్యత తమ ప్రభు త్వానిదని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ ఫుడ్‌ప్రాససింగ్ మంత్రివర్యులు కాకాణి గోవర్ధనరెడ్డి తెలిపాడు. మండలంలోని పిడూరుగ్రామంలో బుధవారం ఉదయం ఆగ్రామ మాజీసర్పంచ్ వై.సి.పినేత మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి సమక్షంలో సచివాలయ భవనం,వై.ఎస్.ఆర్ హెల్త్ క్లినిక్,టి.టి.డి నిధులతో శీతారామాలయ శంకుస్తాపనకీర్తిశేసులు మన్నెమాల రాధాకృష్ణారెడ్డి సరస్వతమ్మ గార్ల జ్ఞాపకార్ధం నిర్మించిన స్మశాన మహాప్రస్తానం ప్రారంబోత్స వ కా ర్యక్రమాలను ప్రారంభించి సచివాలయం వద్ద జరిగిన సభలో ప్రసంగించారు. తమ తల్లి,దండ్రుల జ్ఞాపకార్ధం సొంత నిధులు 17లక్షల రూపాయలు మహాప్రస్తానంకు ఖర్చుచేసిన సోదరులు మన్నెమాల సాయి మోహన్‌రెడ్డి,నిరంజన్‌రెడ్డిలను మంత్రి సభలో అభినందించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో చెప్పిన హామీలను 92శాతం పనులను పూర్తిచేశాడని చరిత్రలో ఏముఖ్యమంత్రి చేయలేదని గోవర్ధన్‌రెడ్డి సభలో చెప్పగానే కార్యకర్తలు నాయకులు చప్పట్లుకొట్టి హర్షం వ్యక్తం చేశారు. గ్రామాలలో పంచాయతీ భవనంలేని ఊర్ల లోసైతం సచివాలయాలు,రైతుబరోసా కేంద్రాలు, వై.ఎ స్.ఆర్ హెల్త్‌క్లినిక్‌లు నిర్మించి ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాలరూపురేఖలే మార్చాడని కితాబిచ్చాడు. అలాగే గడప,గడప కార్యక్రమంలో తెలుసుకున్న సమస్యలను నూటికి నూరు శాతం పూర్తిచేస్తామని హామీయిచ్చారు. ఆముందుగ కాకాణి గోవర్ధనరెడ్డికి సాయిమోహన్‌రెడ్డి సమక్షంలో ఘనస్వాగతం లభించింది. వై.ఎస్.ఆర్ యంత్రసేవా పదకం కింద ట్రాక్టర్‌ను మోచర్ల సుబ్బారావుకు మంత్రిచేతుల మీదుగ అందజేశారు. జగనన్న ఇళ్ళు ఏడాదిగ నిర్మించకుండ ఆపేసిన కాంట్రాక్టర్ సుబ్బారెడ్డిపై చర్యలు తీసుకోవాలని సాయిమోహన్‌రెడ్డి మంత్రికి సభలో ఫిర్యాదు చేశాడు. ఈకార్యక్రమంలో తహసిల్‌దార్ లక్ష్మీనారాయణ,ఎం.పి.పి గుండాల వజ్రమ్మ,వైస్ ఎం.పి.పి తిక్కవరపు వెంకటరమణారెడ్డి,సర్పంచ్ కోట్లపాటి చెంచుమునెయ్య,వై.సి.పినేతలు కడివేటి చంద్రశేఖరరెడ్డి,కిషోర్ నాయుడు,గుండాల ఆదినారాయణ,సర్పంచ్‌లు బందిల వేణుగోపాల్,వెంకటరమణయ్య యాదవ్‌కొండూరు ఉపసర్పంచ్ ఆవుల తులశీరామ్‌యాదవ్,ఎ.డి.ఎ శివనాయక్,ఎం.పి.డి.ఒ గండవరపు వెంకటేశ్వర్లు,నెట్‌క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్,వ్యవసాయ మండలి అధ్యక్షులు జట్టి సురేందర్‌రెడ్డి,వ్యవసాయాదికారి ఎస్‌కె జకీర్,ఇ.ఒ.పి.ఆర్.డి ఆత్మకూరు వెంకటరమణ,విరువూరు పంచా యతీ కార్యదర్శి కృష్ణవేణి,ఐ.సి.డి.ఎస్ సి.డి.పి.ఒ విజయ లక్ష్మి, వై.సి.పినేతలు చల్లా నవకోటి,శ్రీనివాసులు,అధికార ప్రతినిధి దాసరి మహేంద్రవర్మ,సి.ఐ సంఘమేశ్వరరావు,ఎస్.ఐ ముత్యాలరావు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు



**నెల్లూరు కార్పొరేషన్,మే17,ప్రభాతవార్త** విద్యాసంస్థల వాహనాలకు సంబంధించిన డ్రైవర్లు విద్యార్థులను సురక్షితంగా విద్యాలయాలకు చేర్చేందుకు రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహనా సదస్సు ఏర్పాటు చేస్తున్నామని ఉపరవాణ కమిషనర్ బి.చందర్ పేర్కొన్నారు. బుధవారం ఉపరవాణ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిరోజూ రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. ఫిట్నెస్ దృవీకరణ పత్రానికి వాహనాన్ని తీసుకువచ్చే విద్యాసంస్థలడ్రైవర్లకు ఉపరవాణ కమిషనర్ కార్యాలయంలో ప్రతిరోజూ రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునన్నారు. పవర్‌పాయింట్‌ప్రజెంటేషన్ ద్వారా అత్యవసర సమయంలో వాహన డ్రైవర్లు స్పందించాల్సి న తీరును సవివరంగా వివరించడం,అత్యవసర సమయంలో పిల్లలను ఏ విధంగా కిందకుదింపాలి,ఎమర్జెన్సీ డోర్ ఆవశ్యకత,అగ్నిమాపక పరికరం ఎలా వాడాలి అనే అంశాలపై 7నిమిషాలు గల వీడియోని ప్రదిర్శంచారు. రహదారి ప్రమాదాలు జరుగకుండా, విద్యార్దులు బస్సు ఎక్కేటప్పుడు,దిగేటప్పుడు,వాహన డ్రైవర్లు తీసుకోవాల్సి న జాగ్రత్తలు తెలియజేశా రు. డ్రై వింగ్ ఒక సామాజిక బాధ్యతఅని రహదారిపై ప్రయాణించేప్రతి ఒక్కరూ తమ కుటుంబసభ్యులుగానే భావించాలని,విధిగా ప్రతి స్కూల్ బస్ డ్రైవర్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇంచార్జ్ ప్రాంతీయ రవాణా శాఖాధికారికొర్రపాటి మురళీమోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారి బాలమురళీకృష్ణ,కార్తీక్‌పవన్,ఎస్‌కె బాబు,పరిపాలన అధికారి కిషోర్, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు పూర్ణచంద్రరావు,స్వప్నిల్‌రెడ్డి,రఘువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రళయకావేరి క్రిష్ణప్రియకు నగదు బహుమతి



**కావలి, మే 17 ప్రభాతవార్త** కావలి శ్రీ చైతన్య పాఠశాల 2వ బ్రాంచ్‌లో 10వ తరగతి చదివిన ప్రళయకావేరి క్రిష్ణప్రియ 600 మార్కులకు గాను 595 మార్కులు సాధించి స్టేట్‌లో మూడవ ర్యాంక్, జిల్లాలో మొదటి ర్యాంక్ కైవసం చేసుకోవడంతో పది వేల రూపాయలు ప్రోత్సా హక బహుమతిని అందజేశారు. కావలి ఎంపి డివో కార్యాలయంలో బుధవారం జరిగిన విభిన్న ప్రతిభావంతుల పరికరాల పంపిణీ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి ఫలితాలలో అత్యధిక మార్కులు సా ధించిన ప్రళయకావేరి క్రిష్ణప్రియకు ఈ నేతల చేతులు మీదుగా పది వేల రూపాయలు ప్రోత్సా హక బహు మతిగా అందజేసి అభినందనలు తెలియజేశారు. క్రిష్ణప్రియ బాగా చదివి ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడి తల్లి దండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తేవాలని వారు ఆశీస్సు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, మాజీ మున్సి పల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, జెడ్పీటీసీ జంపాని రాఘవులు, మాజీ కౌన్సి లర్లు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కనపర్తి రాజశేఖర్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, దివ్యాంగుల నాయకులు టి.సి.మాల్యాద్రినాయుడు, పోసిన వెంకట్రావు, వైసి పి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రీన్‌హాండ్స్ సంస్థ మహిళా నేతల్ని ప్రశంసించిన బీద మస్తాన్‌రావు



**కావలి, మే 17 ప్రభాతవార్త** కావలి ఎంపిడివో కార్యాలయ ఆవరణలో గ్రీన్‌హాండ్స్ సంస్థ వేమూరి గాయత్రి ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు పాల్గొని ఆయన చేతుల మీదుగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సంస్థ మహిళలు చేస్తున్న సేవా కార్యక్రమాలు తెలుసుకొని పేరుపేరున పలకరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, వైసిపి నేత అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపెంటలో విద్యుత్ షాక్‌కు గురై డ్రైవర్ రబ్బానీ మృతి



**కావలి, మే 17 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో సిమెంటు రాళ్ళు అంగడికి కంకర చిప్స్ లారీ లోడు దించుతున్న సమయంలో బుధవారం కరెంటు వైర్లకు లారీ తగిలి డ్రైవర్ రబ్బానీ (60) అక్కడికక్కడే మృతి చెందాడు. కర్నూలు జిల్లా బండి ఆత్మకూరుకు చెందిన డ్రై వర్ రబ్బానీ విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందడంతో కు టుంబ సభ్యులు తల్లడిల్లిపోతున్నారు. రూరల్ ఎస్ఐ వెం కట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 20వ డివిజన్‌లో పారిశుద్ధ్య నిర్వహణ పనులు పర్యవేక్షించిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్,మే17,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్లలో పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించి పనుల పర్యవేక్షణలో భాగంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ బుధవారం స్థానిక28వ డివిజన్ శాంతినగర్ రోడ్డులను కార్పొరేటర్ అహల్యతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్లోని 28/3సచివాలయ పరిధిలోని వీధులు,డ్రైన్లు,కాలువలు మేయర్ స్వయంగా చూశారు. ఈ సందర్భంగా డివిజన్ వ్యాప్తంగా అన్ని వీధులు,రోడ్లు,కూడళ్లలో చెత్త వ్యర్థాలు ఎక్కడా కూడా కనిపించకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు మేయర్ ఆదేశించారు. శాంతినగర్‌లో సిసిరోడ్లు కావాలని స్థానికులు మేయర్ కోరారు. ఇంతకుముందు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శాంతినగర్‌ను పర్యటించినప్పుడు స్థానిక ప్రజలు సిసిరోడ్లు కావాలని వారి దృష్టికి కూడా తీసుకువచ్చారని,వారు వెంటనే సిసిరోడ్డు శాంక్షన్ చేయించడం కూడా జరిగిందని,రోడ్డుకు టెండర్లు పూర్తి అయ్యాయని,రోడ్డు నిర్మాణం ప్రారంభం కావాల్సి ఉందని,త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన పూర్తి చేసేలా అధికారులను ఆదేశాలు ఇచ్చామని స్థానికులకు తెలియజేశారు. అనంతరం అధికారులతో మేయర్ మాట్లాడుతూ సదరు కాంట్రాక్టర్లతో మాట్లాడి త్వరితగతిన రోడ్డు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్తను వేయరాదని,పరిసరాల పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహించే వారి సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. డివిజన్ పరిధిలో శాశ్వత రోడ్ల నిర్మాణం,పారిశుధ్య పనుల నిర్వహణ,వీధిదీపాలు,తాగునీరు,జనావాసాల మధ్య కుక్కలు,పందులు సంచారం వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికితీసుకువస్తే వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మేయర్ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు,అధికారులు,సచివాలయ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## అదికారుల తీరుపై అసహనాన్ని వ్యక్తంచేసిన నేతలు



**వరికుంటపాడు,మే17,ప్రభాతవార్త:**చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు నెలల కొద్ది సామాన్య ప్రజలను కార్యాలయాల చుట్లు తిప్పుకోవడమేంటంటు అదికారుల పనితీరుపై నేతలు అసహనాన్ని వ్యక్తంచేశారు. బుధవారం స్తానిక స్త్రీశక్తి భవన్‌లో ఎం.పి.పి గవదకట్ట వెంకటరమణమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో తహసిల్‌దార్,విద్యుత్‌శాఖ అధికారులపైన సొసైటి అధ్యక్షుడు కామేపల్లి వెంకటరత్నం పనీతీరు బాగాలేదని సామాన్యుల సమస్యలు పరిష్కారం కావడంలేదని మండిపడ్డారు. డక్కునూరులో ఓరైతు విద్యుత్ కనెక్షన్‌కోసం తహసిల్‌దార్ కార్యాలయంచుట్లు ఆరు నెలలుగ తిరుగుతున్నా తహసిల్‌దార్ స్పందించడంలేదని సమావేశం లో నిలదీశారు. ఈసమావేశానికి హాజరైన వివిద శాఖల అదికారులు సమావేశం ప్రారంబమైన కొద్దిసేపటికే బయటకి వెళ్ళిపోవడం అలాగే మరికొంతమంది సమావేశ మందిరంలోనే నవ్వుకుంటూ మాట్లాడు కుంటుం డడం సమావేశం జరిగిన తీరును ఎండగడుతుంది. అందరికి ఆదర్శంగ వుండాల్సి న అధికారులే పద్దతులు పాటించకపోవడం మండలస్తాయి అధికారులు పనిచేసే విధానాన్ని తెలుపుతుంది. ఈసందర్బంగ ఎం.పి.పి గవదకట్ట వెంకటలక్ష్మమ్మ మాట్లాడుతు ఎం.పి.పి నిధులు 56లక్షలు వున్నాయని సచివాలయాలు తనిఖీచేసి అవసరమైనచోట ఆనిధులు వినియోగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎం.పి.డి.ఒ విజయభా స్క ర్‌రావు,తహసిల్‌దార్ అబ్దుల్‌హమీద్,జట్.పి.టి.సి సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర,వైస్ ఎం.పి.పిలు సి.హెచ్ మధు,పి మధు,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను సాధించాలి



**కందుకూరు,మే17,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ కందుకూరు నియోజకవర్గంలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత కలిగిరి,కొండాపురం మండలాల్లో ఆయన తనిఖీ చేసి లింగ సముద్రం మండలంకి వచ్చారు. అక్కడ మండలంలోని పెంట్రాల పంచాయతీలో జగనన్న కాలనీ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని,లబ్ధిదారులు త్వరగా ఇళ్లనిర్మాణం చేపట్టాలని సూచించారు. అనంతరం మండలకేంద్రమైన లింగసముద్రంలో పలుచోట్ల విస్తృతంగా పర్యటించారు. రక్తహీనతతో బాధపడుతున్న ఇద్దరిని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరంవలేటివారిపాలెం మండలంలోని తహశీల్దార్ కార్యాలయాని వెళ్లి పరిశీలించిన అనంతరం సచివాలయానికి వెళ్లి రికార్డులు తనిఖీ చేసి సిబ్బందితో మాట్లాడారు. తదనంతరంకందుకూరులోని ఏరియా వైద్యశాలను తనిఖీ చేసి వైద్యులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కందుకూరు తహశీల్దార్ కార్యాలయంలో సమావేశమై య్యారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సబ్‌కలెక్టర్ శోభిక అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన హాజరై అధికారులతో సమావేశమైయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పలు పథకాలను ప్రజల కోసం ప్రకటించిందని అందుకు అనుగుణంగా నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాల్సి న బాధ్యత అధికారులపైఉందన్నారు. సచివాలయ సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్‌కలెక్టర్ శోభిక,తహశీల్దార్ సీతారామయ్య,ఇన్‌చార్జి హౌసింగ్‌పిడి నాగరాజు,లింగసముద్రం తహశీల్దారన సుధాకర్,మోటార్ వాహనాల శాఖ తనిఖీ అధికారి షేక్.రఫీకె అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.